# S-16

## సర్వశిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

# సంగ్రహణాత్మక మదింపు - I - 2017 - 2018

## పరిసరాల విజ్ఞానం

(తెలుగు మీడియం)

తరగతి : 4) (గరిష్ట మార్కులు : 50) (సమయం : 2-30 గం॥

| విద్యా ప్రమాణాలు | I<br>విషయావ గాహన | II<br>ప్రశ్నించడం పరికల్పనలు చేయడం | III<br>ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | IV<br>సమాచార నైపుణ్యాలు | V<br>బొమ్మలు గీయడం పటనైపుణ్యం | VI<br>ప్రశంస విలువలు జీవవైవిధ్యం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 5 | 6 | 7 | 8, 9 | 10, 11 | 12, 13 | |
| కేటాయించిన మార్కులు | 20 | 5 | 5 | 10 | 5 | 5 | 50 |
| సాధించిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు .............................................................. క్రమ సంఖ్య ....................

**I) విషయావగాహన : (20 మార్కులు)**

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి. 5

అ) మీ ప్రాంతంలో కొంతమంది పిల్లలు బడికి రాకుండా పనులలోకి వెళతారు కదా! అలా పిల్లలను పనులలో పెట్టుకోవడం, పనులకు పంపడం చట్టరీత్యా నేరం కదా! ఇలా పిల్లలు పనులకు వెళ్ళడానికి కారణాలు ఊహించి రాయండి.

(లేదా)

ఆ) జంతువులు, పక్షులు జీవన విధానానికి మానవ జీవన విధానానికి అవినావభావ సంబంధం ఉందని ఎలా చెప్పగలవు?

2. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

అ) "ఆడుకోవడం పిల్లల హక్కు" అనడానికి సరైన కారణాలు ఊహించి రాయండి. 2

ఆ) పక్షులు, జంతువులు జీవన విధానానికి పోలికలు భేదాలు రాయండి. 3

[ Turn Over...

3. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5 x 1 = 5

అ) ఆడపిల్లలు, మగపిల్లలు వేరువేరు ఆటలు ఆడటం సరైనదేనా మీ అభిప్రాయం ఏమిటి?

ఆ) వ్యవసాయానికి ఉపయోగపడే మీ ప్రాంతంలో ఉన్న రెండు జంతువుల పేర్లు రాయండి.

ఇ) పక్షులు గూళ్ళను ఎందుకు కట్టుకుంటాయి?

ఈ) అంతరిస్తున్న రెండు జంతువుల పేర్లు రాయండి.

ఉ) విద్యుత్ వినియోగం రోజు రోజుకు పెరిగిపోతుంది కారణం ఊహించి రాయండి.

4. క్రింది వాటిని జతపరచండి. 5 x ½ = 2½

| | | |
|---|---|---|
| 1) బట్టలు ఉతకడం | ( ) | అ) గ్రైండర్ |
| 2) ఇల్లు పరిశుభ్రం చేయడం | ( ) | ఆ) వాషింగ్ మిషన్ |
| 3) పిండి రుబ్బడం | ( ) | ఇ) వాక్యూమ్ క్లీనర్ |
| 4) చట్నీలు చేయడం | ( ) | ఈ) మిక్సీ |
| 5) వంట వండటం | ( ) | ఉ) ప్రెషర్ కుక్కర్ |

5. క్రింది ఖాళీలను పూరించండి. 5 x ½ = 2½

అ) ఎక్కువ మంది కలిసి నివసించే కుటుంబాన్ని ________________ కుటుంబం అంటారు.

ఆ) కబడ్డీ ఆటలో అవుటైన వారు ________________ వెలుపల కూర్చోవాలి.

ఇ) పాము ________________ ద్వారా అలికిడిని, ధ్వనులను గుర్తిస్తుంది.

ఈ) చీమ తన బరువు కంటే సుమారు ________________ రెట్లు బరువైన పదార్థాన్ని మోయగలుగుతుంది.

ఉ) తేనెటీగలు ________________ ను తయారు చేసుకుంటాయి.

[ Contd...3

## II) ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం : (5 మార్కులు)

6. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 5

అ) "హరి తన పెరటిలో ఉన్న చెట్టుపై ఉన్న తేనెపట్టును చూశాడు. ఇంకా దానిని గురించి తెలుసుకోవాలనుకున్నాడు. తరువాత హరి వాళ్ళ నాన్నను ఏయే ప్రశ్నలు అడిగి ఉంటాడో ఊహించి రాయండి.

(లేదా)

ఆ) మీరు క్రొత్తగా కబడ్డీ ఆటను ఆడాలనుకుని దానిని గురించి తెలుసుకోవాలనుకున్నారు. అందుకు మీరు ఉపాధ్యాయుడిని ఏయే ప్రశ్నలు అడిగి తెలుసుకుంటారో ఐదింటిని రాయండి.

## III) ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు : (5 మార్కులు)

7. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 5

అ) మీ వీధి పరిసరాలలోని పిల్లలు మీకు తెలియని ఏదైనా ఒక ఆటను ఎలా ఆడుతున్నారో చూడండి. ఆ ఆటను ఆడే విధానాన్ని వరుస క్రమంలో రాయండి.

(లేదా)

ఆ) మీరు పక్షి గూడును తయారుచేయాలనుకుంటున్నప్పుడు దాని నిర్మాణానికి కావలసిన వస్తువులు ఏమేమి సేకరిస్తారో పట్టికలో రాయండి.

## IV) సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్ట్ పనులు : (10 మార్కులు)

క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 x 5 = 10

8. మీ గ్రామ పరిసరాలలో ఉండే జంతువులను చూచి అవి ఏయే ప్రయోజనాలకు ఉపయోగపడతాయో పట్టికలో నమోదు చేయండి.

| ఆహారాన్నిచ్చేవి | వ్యవసాయానికి ఉపయోగపడేవి | ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడేవి |
|---|---|---|
| | | |

[ Turn Over...

9. కబడ్డీ ఆట ఆడే విధానమును, ఆట నియమాలను క్రింది పట్టికలో నమోదు చేయండి.

| ఆట పేరు | ఆడే విధానం | ఆట నియమాలు |
|---|---|---|
| | | |

V) **బొమ్మలు గీయడం - పట నైపుణ్యాలు : (5 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

10. నీకు ఇష్టమైన ఒక పక్షి చిత్రాన్ని గీసి, దానికి రంగులు వేయండి. దాని గురించి రెండు వాక్యాలు రాయండి. 3

11. కబడ్డీ కోర్టు పటం గీసి, గీతలను వాటి పేర్లతో గుర్తించండి. 2

VI) **ప్రశంస - విలువలు - జీవవైవిధ్యం : (5 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

12. జంతువులకు మనతో సమానంగా జీవించే హక్కు ఉంది కదా! వీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేసేలా నినాదాలు రాయండి. 3

13. ఆటలలో ఓడిన వారిని నిరుత్సాహపరచి హేళన చేయకూడదు కదా! ఓడిన వారితో మీరైతే ఎలా ప్రవర్తిస్తారో తెలియజేయండి? 2